# ఇది కోవిడ్-19 వ్యాధా లేక వ్యాక్సిన్ రియాక్షనా?

**కోవిడ్-19 లక్షణాలు**
వ్యాక్సినేషన్ వేయించుకోవడం వలన కనిపించనివి:

**దగ్గు**

**ఊపిరి తీసుకోవడంలో ఇబ్బంది కలగడం**

**ముక్కు కారడం**

**గొంతు నొప్పి**

**రుచి లేదా వాసన తెలియకపోవడం**

మీకు పైన పేర్కొన్న లక్షణాలు ఉండి, మీకు కోవిడ్-19 ఉండవచ్చని భావిస్తే, వైద్య సలహాను కోరండి. మీరు కోవిడ్-19 పరీక్ష చేయించుకోవడం అవసరం కావచ్చు.

**వ్యాక్సిన్ రియాక్షన్లు**
కోవిడ్-19 లక్షణాలను పోలి ఉండేవి:

**జ్వరం**

**నిస్సత్తువ**

**కండరాల నొప్పులు**

**విరేచనాలు**

**వికారంగా అనిపించడం**

**తల నొప్పి**

వ్యాక్సిన్ రియాక్షన్లు ఒకటి లేదా రెండు రోజులలో పోతాయి. ఒకవేళ మీకు బాగా అస్వస్థతగా అనిపిస్తే వైద్య సలహా గురించి ఆలోచించండి.

**వ్యాక్సిన్ రియాక్షన్లు**
కోవిడ్-19 వ్యాధి వలన కనిపించనివి:

**ఇంజక్షన్ చేసిన చోట నొప్పి, ఎర్రబడటం లేదా వాపు**

ఈ రియాక్షన్లలో ఏదైనా ఒకటి మీరు మీ సాధారణ కార్యకలాపాలను (షూలను కట్టుకోవడం, టైప్ చేయడం, మొదలైనవి) చేసుకోనివ్వకుండా నిరోధిస్తుంటే, వైద్య సలహాను తీసుకోండి.

## కోవిడ్-19 వ్యాక్సిన్ కోవిడ్-19 వ్యాధిని కలుగజేసేది **కాదు.**
## కోవిడ్-19 వ్యాక్సిన్ కోవిడ్-19 పీసీఆర్ (PCR) పరీక్ష పాజిటివ్‌గా వచ్చేలా చేసేది **కాదు**

మీకు కోవిడ్-19 పాజిటివ్ అని ఇప్పుడే పరీక్షలో తేలితే, అనుసరించాల్సిన మార్గదర్శకాలు ఇక్కడ ఉంటాయి: **COVIDvaccineWA.org**

వాషింగ్టన్లో కోవిడ్-19 విస్తృతంగా ఉంది. మీ తుది డోస్ తరువాత 2 వారాలు గడిచే వరకు వ్యాక్సిన్ పూర్తి ప్రభావాన్ని చూపదు. కాబట్టి, మీరు ఒకటో లేదా రెండో డోసులను వేయించుకున్నాగానీ, ఆ వ్యవధికి ముందే మీరు ఎక్స్పోజ్ అయితే మీకు కోవిడ్-19 సోకవచ్చు. వ్యాక్సిన్ వేయించుకున్న తరువాత మీకు అస్వస్థతగా అనిపిస్తే, అది వ్యాక్సిన్ వలన కలిగిన రియాక్షనా లేక మీకు కోవిడ్-19 సోకి ఉండవచ్చా అనే దానిని గుర్తించడానికి ఈ చార్ట్ మీకు సహాయపడుతుంది.

వ్యాక్సిన్ వేయించుకున్న వారికి సాధారణ సూచనలు: వ్యాక్సిన్ వేయించుకున్న తరువాత 72 గంటల్లోగా మీకు జ్వరం (100.5 డిగ్రీల ఫారెన్హీట్ కంటే ఎక్కువ ఉష్ణోగ్రత) వస్తే, ఇంట్లోనే ఉండండి. మీ జ్వరం 48 గంటల్లో తగ్గిపోయి, కోవిడ్-19కు సంబంధించిన ఇతర సూచనలు/లక్షణాలు ఏవీ మీకు లేకపోతే, మీరు తిరిగి పనికి వెళ్లవచ్చు. 48 గంటల తర్వాత కూడా ఇంకా మీకు జ్వరం ఉంటే, లేదా కోవిడ్-19 వ్యాధికి సంబంధించిన ఇతర లక్షణాలు మీకు ఉంటే, మీరు ఇంటిలోనే ఉండి కోవిడ్-19 పరీక్ష చేయించుకోవాలి.

Washington State Department of Health

**DOH 820-124 April 2021 Telugu**
ఈ డాక్యుమెంట్‌ను మరో ఫార్మాట్లో అభ్యర్థించడానికి, 1-800-525-0127కు కాల్ చేయండి. చెవుడు లేదా వినడం కష్టమయ్యే వినియోగదారులు, దయచేసి 711 (Washington Relay)కి కాల్ చేయండి లేదా civil.rights@doh.wa.gov. ఇమెయిల్ చేయండి